

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# ఇంకా ఎంతకాలం?



**యాసంగి బోనస్ కోసం ఎదురు చూపులు**

**జిల్లాలో రూ.28 కోట్ల బకాయిలు**

**మొత్తంగా 99,366 క్వింటాళ్ల కొనుగోలు**

**సన్నధాన్యం 56,050.40 క్వింటాళ్లు**

**బోనస్ ఆశతో ఖరీఫ్‌లోనూ సన్నాల వైపే మొగ్గు**

**రైతుల రుణాలపై పెరుగుతున్న వడ్డీ భారం**

**బకాయిలు ఇప్పటికైనా చెల్లించాలని అన్నదాతల విజ్ఞప్తి**

**రంగారెడ్డి అర్బన్, నవంబరు 11, ప్రభాతవార్త:** యాసంగి సీజన్‌లో సన్న ధాన్యం సాగుచేసిన రైతులు సర్కారు నుంచి రావాల్సిన బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ వరి కోతలు ప్రారంభం అయ్యాయి. ఇంత వరకూ యాసంగి సీజన్ తాలూకూ బోనస్ రాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ ఓ అయినా విక్రయించబోయే సన్న ధాన్యానికి సకాలంలో బోనస్ వస్తుందో లేదోనన్న అనుమానం వారిని వెంటాడుతోంది. గత యాసంగిలో మొత్తం 99,366 క్వింటాల ధాన్యాన్ని రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందులో దొడ్డు ధాన్యం 43,064.40 క్వింటాళ్లు, సన్నధాన్యం 56,050.40 క్వింటాళ్లు ఉన్నాయి. దాదాపు 1971 మంది రైతుల నుంచి ఈ సన్నాలను పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేసింది. ఇందుకు గాను బోనస్ కింద దాదాపు రూ.28 కోట్లు వారికి చెల్లించాల్సి ఉంది.

గత యాసంగి ధాన్యం కొనుగోళ్లను గత మార్చి నెల నుంచి పౌరసరఫరాల సంస్థ ప్రారంభించింది. దాదాపు జూన్ మొదటి వారం వరకు కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగింది. రైతుల నుంచి సన్నాలు కొనుగోలు చేసిన నాలుగైదు రోజుల్లో బోనస్ పైసలు జమచేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు చెల్లించే ఆలోచన సర్కారు చేయడం లేదనే విమర్శలున్నాయి.

**ఖరీఫ్‌లో సన్నాలు సాగుకే మొగ్గు**

సన్నాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుండడంతో జిల్లాలో సన్న వరి సాగుకే రైతులు ఆసక్తి కనబరుసున్నారు.

ఈ సీజన్‌లో దొడ్డు రకం వరి ధాన్యం కంటే అధికంగా సన్న రకం వరి సాగు అవుతున్నట్లు అధికారిక గణాంకాల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో దాదాపు లక్షల యాభైవేల ఎకరాల్లో వరి సాగు కాగా అందులో దాదాపు లక్షల ఎకరాల వరకు సన్నాలు సాగు చేస్తోన్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి యాసంగితో పోలిస్తే ఖరీఫ్‌లో సన్నాలను రైతులు ఎక్కువగా సాగు చేస్తారు. ఈ ఖరీఫ్‌లో సాగైన వరిలో 60శాతానికి పైగా సన్న రకాల ధాన్యమే ఉంటుదని రైతులు చెబుతున్నారు.

**పెట్టుబడి అప్పులు తీర్చుకోవటానికి బోనస్‌పై ఆశలు**

కేంద్ర ప్రభుత్వం 2025-26 సీజన్‌కు సంబంధించి వరికి కనీసమద్దతు ధరను ప్రకటించింది.

ఈమేరకు సాధారణ రకానికి క్వింటాకు రూ.2369 చొప్పున, గ్రేడ్ఏ ధాన్యానికి రూ.2,389 చొప్పున రైతులకు చెల్లిస్తారు. సన్న ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు మరో రూ.500 బోనస్‌ను అదనంగా చెల్లిస్తోంది. దీంతో సన్న ధాన్యంపై బోనస్ డబ్బులు వచ్చాక పెట్టుబడి కోసం చేసిన అప్పులను తీర్చుకుందామనుకుని ఆశపెట్టుకున్న చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఆరు నెలలుగా బోనస్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో అప్పులపై వడ్డీల భారం పెరుగుతోందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు అక్టోబరు మొదటి వారంలో ప్రారంభం అయినా నేపథ్యంలో ఇకనైనా ధాన్యం బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్నదాతలు కోరుతున్నాయి.

ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో వ్యవసాయ సాహాకార సంఘం, ఐకేపి ద్వారా 34 కొనుగోలు కేంద్రాలను ఏర్పటు చేశారు. యాచారం మండలంలోని చింతపట్ల, నందివనపర్తి, మాడ్గుల మండలంలో నాగిళ్ల, మంచాల, ఇంబ్రహీపట్నం మండలంలో దండుమైలరం, ఇంబ్రహీపట్నం, కందుకూరు, కడ్తాల్, తలకొండపల్లి మండలంలో చుక్కపూరు, కేశంపేట్ మండలలో కొనుగోలు చేస్తున్నారు. సహాకార సంఘం ద్వార తలకొండపల్లి మండలంలోని పడకల్, వెజాల, తలకొండపల్లి, ఆమన్‌గల్లు మండలంలోని ముద్విన్,ఆమన్‌గల్లు, కొందుర్గ మండలంలోని ముట్‌పూరు, పెద్దఎలికచర్ల, కొందుర్గ, చౌదరిగూడెం, హైయత్‌నగర్ మండలోని బాచారం, బండరావిరాల, మహేశ్వరం, చేగూరు, షాద్‌నగర్, మేకలగూడ, పోల్కంపల్లి, మల్కారాం, కేశంపేట్ కొనుగోలు చేస్తున్నారు. డిసియంఎస్ ద్వారా బొండకొండ, కొహెడ, యాచారంలో కొనుగోలు చేయాలని నిర్ణయించింది. అయితే వరి కోతలు పూర్తి స్థాయిలో కాకపోవడంతో కొన్ని కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదు.

## చిన్నారుల ఆనంద హేల

**పలు చోట్ల ఘనంగా బాలల దినోత్సవం**

**సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాలలో సందడి వాతావరణం**



చేవెళ్లలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన



విద్యార్థినులు తయారు చేసిన పరికరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

## మహనీయులను ఆదర్శంగా తీసుకోండి

**కలెక్టర్ ప్రతీక్ జైన్**

**కొడంగల్, నవంబర్ 14 ప్రభాతవార్త :** విద్యను ఇష్టంగా చదవడంతో పాటు ఒక నిర్దేశాన్ని ఎంచు కొని అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కొడంగల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల మనుగడ, రక్షణ, అభివృద్ధి భాగస్వామ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యార్థులను ఉద్దేశించి మాటాడారు. ప్రతి ఒక్కరూ ఉన్న శిఖరాల అధిగమించే విధంగా విద్యనభ్యసించాలన్నారు. వివిధ భాషల మీద పట్టు సాధించాలని కలెక్టర్ సూచించారు. చదువుకున్న కళాశాలలకు,

మిగతా 2లో



మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

## నియోజకవర్గ అభివృద్ధికి పరితపిస్తా

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..**

**పరిగి, నవంబరు 14, ప్రభాతవార్త వికారాబాద్:** జిల్లా, పరిగి నియోజక వర్గంలో అన్ని రంగాలను, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం పరితపిస్తానని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పరిగికి తెచ్చిన నిధులు, జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ శుక్రవారం పరిగి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. పరిగి మున్సిపల్ అభివృద్ధి కొరకు రూ.20 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే రూ.25 కోట్ల పనులకు టెండర్ దశలో ఉన్నాయని, త్రాగునీటి, వాటర్ ట్యాంకులు, పైప్ లైన్ల నిర్మాణాలకు రూ. 16 కోట్లతో పనులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 30 లక్షలతో ఓపెన్ జిమ్ కొరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తుచేశారు. పరిగి పరిసరాల్లో కొన్ని ప్రాంతాలు హెచ్.ఎం.డి.ఏ పరిధిలోకి వచ్చినందున రానున్న రోజుల్లో

మిగతా 2లో

# ఫలితంపై ఫోకస్

**జిల్లా వ్యాప్తంగా రాజకీయ శ్రేణులన్నీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చర్చ**

**ఉదయం నుంచి టీవీలకు అతుక్కుపోయిన నేతలు**

**ఫలితాల తీరుపై ఫోన్లలో పరస్పరం విశ్లేషణలు**

**విజయోత్సాహంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబరు 14, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో జిల్లా వ్యాప్తంగా వాడ వాడల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టాపాసులు పెలుస్తూ ర్యాలీలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. నెల రోజులుగా ఉత్కంఠ భరితంగా పోటాపోటీగా కొనసాగిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు కిచ్చన్నాగారి లక్ష్మారెడ్డి ఇలా జిల్లాలోని రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవేళ్ల, కల్వకుర్తి, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు, నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు, సీనియర్ నాయకులు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, స్టేట్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జూబ్లీ హిల్స్‌లోని పలు డివిజన్లలోని ఆయా కాలనీలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తమ ఇంటింటిని ప్రచారం నిర్వహించారు.

ఈ ప్రచారంలో జిల్లాలోని అన్ని నియోజక వర్గాలు, అన్ని మండలాల నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యన పోటాపోటీగా నువ్వా నేనా అన్నట్లుగా ఉత్కంఠగా జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడంతో సంబరాల్లో మునిగిపోయారు.







శుక్రవారం ఉదయం నుంచి జూబ్లీహిల్స్ ఫలతాల కోసం టీవీలు, ఫోన్లకు అత్తుకుపోయిన కాంగ్రెస్ నాయకులు మొదటి రౌండ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అధిక్యత రావడం వరుసగా పన్నది రౌండ్ల వరకు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల పైన మెజారిటీ రావడంతో కాంగ్రెస్ నాయకులు, జిల్లాలోని నియోజకవర్గాల శాసన సభ్యులు, ఇంచార్జ్‌లు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల తీర్పును ఎవరైనా శిరసావహించాల్సిందే ఈ సందర్భంగా మహేశ్వరం మండలం మాజీ ఎంపీపీ కె రఘుమారెడ్డి మాట్లాడుతూ... ప్రజల తీర్పును ఎవరైనా శిరసావహించాలని అన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దోచుకోవడమే కాకుండా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజలకు అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ కు సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఘట్టుపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అంజయ్య యాదవ్, మాజీ సర్పంచ్ సౌదయ్య, మాజీ గ్రామ అధ్యక్షులు లీదీ సాబేర్, సీనియర్ నాయకులు మల్లప్ప, మాజీ వార్డు నెంబర్ జంగయ్య, కొన్నింటి జంగయ్య, గ్రామ ఉపాధ్యక్షుడు ఎర్ర, సంజీవ, గోసుల వెంకట్ రెడ్డి, కుమ్మరి కుమార్, రాజేంద్రర్ గౌడ్, బొల్లెపాక గోవర్ధన్, ఎర్ర, రమేష్, మంగలి రాజు, గోసుల శేఖర్ రెడ్డి, కుమ్మరి సురేష్, ఎర్ర, స్వామి, యువ నాయకులు ఎర్ర, యాదగిరి, బొల్లెపాక జంగయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పంట ఉత్పత్తుల సేకరణ ప్రక్రియ వేగవంతం

**అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 11 ప్రభాతవార్త :** కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ఉత్పత్తుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. షాద్‌నగర్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మంగళవారం సందర్శించారు. రైతుల నుండి సేకరించిన నిల్వల నాణ్యతను పరిశీలించారు.

ఇప్పటివరకు ఎంత పరిమాణంలో వరి, పత్తి కొనుగోలు చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కేంద్రంలో సరిపడా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచా లని, రవాణా పరమైన ఇబ్బందులు తలెత్త కుండా చుడాలని సూచించారు.

రైస్ మిల్లులకు ఎన్ని లోడ్‌ల లారీలు వెళ్ళాయి, ట్రక్ షీట్లు వెంటవెంటనే తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేస్తున్నారా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిన మీదట కొనుగోలు కేంద్రాలను మూసి వేసే ముందు ట్రక్ షీట్‌లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించు కోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న హిందూ జనశక్తి అధ్యక్షులు లలిత్‌కుమార్

## అనంత'గిరి' కిటకిట

**ప్రదక్షణకు తరలివచ్చిన భక్తజన సందోహం**

**గోవింద నామ స్మరణతో మారుమ్రోగిన అనంతగిరి**

**వికారాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త :** ప్రతి యేటా కార్తీక మాసంలో నిర్వహించే అనంతగిరి ప్రదక్షిణకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 5.30 గంటలకు ప్రారంభమైన గిరి ప్రదక్షిణ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఈ గిరి ప్రదక్షిణలో భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. దారి పొడుగునా గోవింద నామాలు..హరి నామ స్మరణతో అనంతగిరి మారుమ్రోగింది. ఈ గిరి ప్రదక్షిణకు ముఖ్య అతిథులుగా హిందూ జనశక్తి అధ్యక్షులు లలిత్‌కుమార్ పాల్గొని గిరి ప్రదక్షిణలో భక్తులతో పాటు నడిచారు. ప్రతీ సంవత్సరం హిందూ జనశక్తి ఆద్వర్యంలో నిర్వహించే గిరి ప్రదక్షిణకు అతిథిగా మాణిక్ ప్రభు సంస్థాన్ పీఠాదిపతి బాల మార్తాండ మహారాజ్, శ్రీ జ్ఞానపీఠం మహర్షి సాధూ మహారాజ్ శ్రీ రఘోత్తమా మహారాజ్ సైతం పాల్గొన్నారు . ఈ పాద యాత్ర 25 కిలోమీటర్ల పాటు కొనసాగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన హిందూ జనశక్తి అధ్యక్షులు లలిత్ కూమార్ మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణను అనంత పద్మనాభ స్వామి ఆలయం అధికారికంగా నిర్వహించక పోవడం బాధాకరమన్నారు. అనంతగిరి కొండల ు కాపాడుకోవడం కోసమే ఈ గిరి ప్రదక్షిణ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం మొదలు పెట్టిన గిరి ప్రదక్షిణ రూపకర్తలకు అభినందనలు తెలిపారు. గిరి ప్రదక్షిణం ద్వారా హిందువులలో చైతన్యం తీసుకురావడం ముఖ్య ఉద్దేశమని భక్తితో పాటు ధర్మంపై అవగాహన అవసరమని హిందువులు సంఘటితమై అవసరమైతే ప్రతిదాడులకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. లవ్ జీహాద్ మత మార్పిడి లాంటి ప్రమాదాల ు ఎదుర్కోవాలి అంటే కేవలం భక్తి ,భజనలతో పాటు ఎదిరించే తత్వం కూడా హిందువులల్లో పెరగాలని సూచించారు. ధర్మం కోసం పోరాటం , త్యాగం అవసరమన్నారు. ఈ సందర్భంగా పరిగి బీజేపీ నాయకులు

మిగతా 2లో

# సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌పై ఎసిబి నజర్

**కార్యాలయంలో అధికారుల ఆకస్మిక తనిఖీలు**

**లావాదేవీల తీరుపై నిశిత పరిశీలన**

**దళారీల ప్రత్యక్షంతో విస్మయం**

**మేడ్చల్, నవంబరు 14, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరిగాయి. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి వివరాలు సేకరించారు. కార్యాలయంలోకి ఎవరెవరు వస్తున్నారు, డాక్యుమెంట్ రైటర్లు లోపలికి వచ్చి ఏమేమి చేస్తున్నారు, అధికారుల పనితీరును పరిశీలించారు. తనిఖీల అనంతరం ఏసీబీ హైదరాబాద్ సిటీ రేంజ్ డీఎస్పీ గంగసాని శ్రీధర్ విలేకరులతో మాట్లాడుతూ మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఇప్పటికే పలు రకాల పిటిషన్స్ అందాయని, వాటిని ఎంక్వైరీ చేస్తున్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా అలిగేషన్ ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బృందాల వారిగా తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం మద్యాహ్నం 3.30 గంటలకు తనిఖీలు చేశామని అన్నారు. ఇక్కడ ఎలాంటి తప్పులు జరుగుతున్నాయని ఏమేమి కరప్షన్ జరుగుతున్నాయని ఇంతకు ముందే తమ బృందాలు ఈ కార్యాలయాన్ని సందర్శించి పలు విషయాలు పరిశీలించి రికార్డు చేసి పెట్టాయని పేర్కొన్నారు. సాధారణంగా రిజిస్ట్రేషన్ చేసుకునే వ్యక్తులు మాత్రమే కార్యాలయంలోకి వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి కాని, లోపల 10 మంది డాక్యుమెంట్ రైటర్లు, ఏజంట్లు ఉన్నారని తెలిపారు. వారి వద్ద ఉన్న డాక్యుమెంట్లు ఆపి పెట్టి వారు ఫీజులు ఏమైనా ఇస్తున్నారా అని తనిఖీ చేస్తున్నామని చెప్పారు. గతంలో ఈ మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై అన్ని రకాల ఫిర్యాదులు ఉన్నాయని వాటి పరిశీలిస్తున్నామని, ప్రస్తుతం మాత్రం ఎలాంటి డబ్బులు దొరకలేదని, కొన్ని డాక్యుమెంట్లు మాత్రమే లభించాయని వాటి డాక్యుమెంట్ల యజమానులను పిలిచి మాట్లామని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు డీఎస్పీ జవాబిచ్చారు.



మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేస్తున్న ఎసిబి అధికారులు

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాలు నివారించి ప్రజల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగు జాగ్రత్త చర్యల ు చేపట్టాలన్నారు. జాతీయ రహదారులపై అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు, రవాణా, జాతీయ రహదారులు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రమాద స్తలాల ు గుర్తించి ప్రమాదాలు జరగకుండా రోడ్లకు ఇరువైపుల పొదలు తొలగించడం, స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డుల ు ఏర్పాటు చేసి ప్రమాదాల ు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అవసరమున్న ప్రాంతాల్లో బ్లిక్కర్ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.





వాహనాల్లో మోతాదుకు మించి సామాగ్రిని తీసుకువెళ్ళే వాహనాలపై దృష్టి సారించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆటోలలో కూడా డ్రైవర్ ఇరు ప్రక్కల కూర్చుని ప్రయాణం చేస్తున్నారని అటువంటి వారికి అవగాహన కల్పించి ఇలాంటి ప్రయాణాలు జరుగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇసుక అక్రమ రవాణా జరుగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అక్రమ రవాణా జరిపే వాహనాల ు సీజ్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పెట్రోల్ బంకుల్లో కనీస మౌలిక వసతులైన టాయిలెట్లు, త్రాగునీరు, గాలి మిషన్లు తప్పనిసరిగా ఉండేలా యాజమాన్యాలకు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

## శస్త్రచికిత్సకు సాంకేతిక దన్ను

**వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాం**

**ఎస్ఐఎస్ సాఫ్ట్వేర్ ఇండియా ఎండీ మెల్కియస్ మంగళం ఆంథోనీ**

**చేవెళ్ల, నవంబర్ 14, ప్రభాతవార్త :** వైద్య రంగంలో సాంకేతిక మార్పులకు కృషి చేస్తున్నట్లు ఎస్ఐఎస్ సాఫ్ట్వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మెల్కియస్ మంగళం ఆంథోనీ తెలిపారు. ఎస్ఐఎస్ సాఫ్ట్వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (సర్జికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (ఎస్ఐఎస్)కు అనుబంధ సంస్థ తన 25వ వార్షికోత్సవ వేడుకలను అజీజ్‌నగర్‌లోని అయానా రిసార్ట్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో ఆవిష్కరణాత్మక సాఫ్ట్‌వేర్ పరిష్కారాలు అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని చెప్పారు.

అంబులేటరీ సర్జరీ సెంటర్లు (ఏఎస్సీ), ఆసుపత్రులను మరింత స్మార్ట్‌గా చేయడానికి సహాయపడుతున్నాయని తెలిపారు. భారతదేశంలోని నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణుల ప్రతిభను సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, నాణ్యతలో వినియోగించిన తొలి ఆరోగ్య సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఒకటిగా ఎస్ఐఎస్ సాఫ్ట్వేర్ ఇండియా ఉందన్నారు.

ప్రపంచవ్యాప్తంగా శస్త్రచికిత్స సేవలలో ముందంజలో ఉన్న టెక్నాలజీ ప్రొవైడర్‌గా ఎదగడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికాలోని 2,700కు పైగా అంబులేటరీ సర్జరీ కేంద్రాలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. శస్త్రచికిత్స సేవలందించే వైద్యులు ఆపరేషన్లలో సమర్థత పెంచేందుకు, ఫలితాలు మెరుగుపరిచేందుకు సహాయపడే సాంకేతికతను అభివృద్ధి చేయడంలో మా సహచరులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గత ఇరవై ఐదేళ్లుగా ఎస్ఐఎస్ సాఫ్ట్వేర్ ఇండియా తన సామర్థ్యాలను విస్తరించిందన్నారు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, క్వాలిటీ అష్యూరెన్స్, రెవెన్యూ సైకిల్ సర్వీసెస్, మెడికల్ కోడింగ్ వంటి విభాగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించిందన్నారు.

ప్రస్తుతం ఈ అనుబంధ సంస్థలో 150కు పైగా నిపుణులు వివిధ విభాగాల్లో పని చేస్తున్నారని తెలిపారు. శస్త్రచికిత్స సేవలందించే వైద్యులకు క్లినికల్, ఆపరేషనల్, ఫైనాన్షియల్ పరంగా మరింత సమర్థంగా మార్చే టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

హైదరాబాద్ కార్యాలయ సిబ్బంది నోయిడాలోని ఎస్ఐఎస్ రెవెన్యూ సైకిల్ సర్వీసెస్ కార్యాలయ బృందం ఒకే వేదికపైకి వచ్చారు.




విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు.



మన్మర్రి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు





అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఓరియేటేంషన్ ప్రోగ్రాంలో పాల్గొన్న అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు












నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవం దృశ్యం



కీసర పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి












# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**షాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** బాలల దినోత్సవం పురస్కరించుకొని లైన్స్ క్లబ్ ఆ హైదరాబాద్, హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొండ విజయ్ సహకారంతో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు వక్తృత్వ, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు ఏ ఊరు లింగప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల్ రాజు, హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు మల్లికార్జున్, గోవర్ధన్ రెడ్డి, అశోక్, ఉపాధ్యాయులు సుశీల, తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయాలి**

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 14, ప్రభాత వార్త:** విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి సమాజ ప్రగతికి దోహదపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని రోటర్ డ్యామ్ ఇంటర్‌నేషనల్ స్కూల్ చైర్మన్ మందాడి విజయ సింహారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ చౌదరిగూడలోని రోటర్ డ్యామ్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో శుక్రవారం ఆరోహణ వార్షికోత్సవ వేడుకలతో పాటు బాలల దినోత్సవ వేడుకలు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠవాల చైర్మన్ మాట్లాడుతూ పిల్లల్లో సేవాభృక్పదంతోపాటు దేశభక్తిని పెంపొందించే విధంగా విద్యాబోధన ఉంటుందని అన్నారు. పిల్లల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో పాటు సంగీత, నృత్య, పౌరాణిక నాటకాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ కె. రూపారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజువల్ ఆర్ట్స్ ట్రైనర్ గీతాభాస్కర్, సిఇఒ జోస్ పాల్‌మోర్, డైరక్టర్ జి. శ్వేతారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**అనురాగ్‌లో ఎన్ఎస్ఎస్ ఓరియెంటేషన్ వేడుకలు**

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 14, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రేరణాత్మక ఎన్ఎస్ఎస్ ఓరియెంటేషన్ కార్యక్రమం జరిగింది. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలపై వీడియో ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సి. మల్లేశ్ మాట్లాడుతూ సామాజిక సేవే థృక్పదంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. యూనివర్శిటీ మేనేజ్‌మెంటు వారి సంపూర్ణ సహకారంతో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు తమ యూనివర్శిటీ తరఫున జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ పి. నారాయణ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. దివాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ట్రైనర్ సాగర్, డిపార్టుమెంటు కొ ఆర్డినేటర్ శ్రీధర్ బిసె, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**పిల్లల అభిరుచులు, ఎదుగుదలపై చర్చ**

**షాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని మన్మర్రి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పిల్లల అభిరుచులు, ఎదుగుదల తదితర వాటిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్, ఉపాధ్యాయురాలు వెంకటమ్మ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ వెంకటేష్, అంగన్వాడీ టీచర్ చైతన్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలి**

**కేశంపేట, నవంబరు 14, ప్రభాతవార్త :** జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని దేవుని గుడి తండాలోని ప్రభుత్వ పాఠశాలలో చిల్డ్రన్స్ డే, బేటి పడావో, బేటి బచావో కార్యక్రమాన్ని నిర్వహిన ఐసిడిఎస్ సూపర్వైజర్ దివ్య సింగ్ . చిల్డ్రన్స్ డే సందర్భంగా చిన్నారులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించారు, చిన్నారులకు సురక్షి తమైన ప్రదేశంలో సంతోషకరమైన వాతావరణంలో పెరిగేలా చూడాలన్నారు, చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానో పాధ్యాయురాలు యమున సిబ్బంది ఫాతిమా పంచాయతీ కార్యదర్శి రమేష్, వినోద విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థి దశ నుండి క్రమశిక్షణతో మెలగాలి**

**కీసర, నవంబరు14, ప్రభాతవార్త :** భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు వనజ, రాజ్యలక్ష్మీలు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిగా, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశానికి మొదటి ప్రధాన మంత్రిగా ఎదిగిన జవహర్‌లాల్ నెహ్రూ గొప్పతనాన్ని వివరించారు. నెహ్రూ హయాంలో పంచవర్ష ప్రణాళికలతో వ్యవసాయ రంగ అభివృద్ధికి డ్యామ్‌లు నిర్మించారన్నారు. రెండవ పంచవర్ష ప్రణాళిక ద్వారా పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఎంతగానో ప్రయత్నం చేశారని వివరించారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణతో చదువుకుంటే పాఠశాల ఉపాధ్యాయులు చెప్పినవి నేర్చుకోవడం ద్వారా మీ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చి పాటలు పాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఉపన్యాసాల పోటీ, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో అగస్త్య ఫౌండేషన్ సభ్యులు త్రివేణి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవింద్‌కుమార్, రఘు, శ్రీదేవి, సుమతి, వనజ, పద్మ, మాలోత్ నాయక్, వరమ్మ, రమాసత్య శ్రీ, కమల, సంధ్యారాణి, అజీజ్, అహ్మద్, పాండురంగారెడి, సంజయ్, రాణి, అర్చన, సుప్రజ, గాయత్రి, వాలంటీర్లు స్వప్న, శ్రీ విద్య, అల్క, పావని, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి**

**కీసర, నవంబరు14, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని కీసర జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం పదవతరగతి చదివిన అత్యధిక ప్రతిభ కనబరచి 5 వందలకు పైగా మార్కులు తెచ్చుకున్న ముగ్గురు విద్యార్థులకు 15 వందల రూపాయల చొప్పున ఏపిపిసి చైర్ పర్సన్ జబీనా ఫాతిమా అందజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, స్నేహలత, వెంకటేశ్వర్లు, వకులాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సంప్రదాయ దుస్తులతో సందడి**

**చెవెళ్ల, నవంబర్ 14, ప్రభాతవార్త:** స్థానిక పల్లవి కిడ్జ్ స్కూల్‌లో చిల్డ్రన్‌డే వేడుకలు గురువారం నాడు ఎంతో ఉత్సాహంగా, ఆనందభరితంగా నిర్వహించారు. చిన్నారులు రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు, పాటలు, నాటికలు ప్రవేశపెట్టి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్కూల్ ప్రాంగణాన్ని విద్యార్థులు తయారు చేసిన అలంకరణలు, చిత్రాలతో అందంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొని, పిల్లలకు చాక్లెట్లు పండ్లు పంచి, బాలల దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించే కార్యకలాపాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్నారుల సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం. ప్రతి బాలుడు తన కలలను నిజం చేసుకునేలా విద్యా వాతావరణం కల్పించడం మాది లక్ష్యం" అని తెలిపారు. చివరగా, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేయగా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**నేటి బాలలే రేపటి పౌరులు**

దౌల్తాబాద్, నవంబర్ 14,ప్రభాతవార్త; దౌల్తాబాద్ మండలంలోని గోకఫసల్‌వాద్ గ్రామంలో ఫైనియర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారంరోజు భారత తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నేహ్రు పుట్టిన రోజు సంధర్భంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వీరేషం, డైరెక్టర్ సుధాకర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..విద్యార్థులు మహనీయుల అడుగుజాడల్లో నడవాలని, విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని కలిగి ఉండి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కేవలం చదువుపై మాత్రమే దృష్టి సారించాలన్నారు. 20 సంవత్సారాలు ఇష్టపడి చదివితే 60 సంవత్సరాలు హాయిగా జీవించవచ్చని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని, పాఠశాల ఉపాధ్యాయులకు సూచిం చారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజ్‌కమల్, అబ్దుల్ రహమాన్, శ్రీనివాస్, నర్సిములు, శ్వేత, రాధిక, ఫెలీనఫాఫీ, నజీమా, గోవిందమ్మ, ఆసీయా, సానీయ, సౌమ్య, దివ్యజ్యోతి, మంజుల, మాధవి, యశోద, అనిత, స్వాతి, భువనేశ్వరి పాఠశాల విధ్యార్థులు పాల్గొన్నారు.

**చిన్నారులై అధికారులుగా**

**దోమ, నవంబరు 14, ప్రభాతవార్త:** భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రు జన్మదినం సందర్భంగ శుక్రవారం నాడు దోమ మండల పరిదిలోని బోంపల్లి, అయినాపూర్, దోమ గూడుర్, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బాలల దినోత్సవం ఘనంగా జరిపారు. 10 తరగతి చదువుతున్న విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా, మండల, జిల్లా స్తాయి అధికారులుగా వేషధారణతో వ్యవహరించి బాధ్యతలు చేపట్టడంతో మండల విద్యాధికారి వెంకట్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగ ఎంఇఒ వెంకట్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి బావి భారతపౌరులుగా ఉన్నత సమాజానికి రూపకర్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఆయా పాఠశాలలో విద్యార్థులు పాఠశాలలో ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. గూడుర్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయ గదిని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రదానోపాధ్యాయులు షఫీ, బాబుచంద్, మేగ్యా, డి.కృష్ణయ్య, ఉపాధ్యాయులు రవికుమార్, సూర్య, ముజీబ్, ఫారత్, సరిత, జ్యోతి, ఉమాదేవి, మాదవి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సేవాభృక్పదంతోపాటు దేశభక్తిని పెంపొందించాలి**

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి సమాజ ప్రగతికి దోహదపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని రోటర్ డ్యామ్ ఇంటర్‌నేషనల్ స్కూల్ చైర్మన్ మందాడి విజయ సింహారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ చౌదరిగూడలోని రోటర్ డ్యామ్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో శుక్రవారం ఆరోహణ వార్షికోత్సవ వేడుకలతో పాటు బాలల దినోత్సవ వేడుకలు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠవాల చైర్మన్ మాట్లాడుతూ పిల్లల్లో సేవాభృక్పదంతోపాటు దేశభక్తిని పెంపొందిచే విధంగా విద్యాబోధన ఉంటుందని అన్నారు.

**శారీరకంగా కూడా ధృఢంగా ఉండాలి**

**షాద్‌నగర్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త:** పట్టణంలోని నారాయణ పాఠశాలలో శుక్రవారం రోజు నారాయణ ప్రీమియర్ లీగ్ (ఈ కిడ్స్) విభాగాలకు పోటీలను ఎంతో ఘనంగా నిర్వహించారు. అలాగే బాలల దినోత్సవ వేడుకలు కూడా ఘనంగా జరిగాయి. ఏ జీఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా కూడా ధృఢంగా ఉండాలి అనే సంకల్పంతో ఈ క్రీడలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. రన్నింగ్ రేస్ , మ్యూజికల్ చైర్, జంబో విత్ కోన్ మొదలైన ఆటలను నిర్వహించారు. విద్యార్థులకు ఎంతో ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొని తమ ఆటపాటలతో అందరిని అలరింప చేశారు. విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి, ఇ కిడ్స్ కో ఆర్డినేటర్ మాధురి, వైస్ ప్రిన్సిపల్ అనసూయ, ఉపాధ్యాయబృంద, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యా వ్యవస్థపై సిఎం ప్రత్యేక దృష్టి**

**కొడంగల్, నవంబరు 14, ప్రభాతవార్త:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాతకొడంగల్ తండా, చిట్లపల్లి యుపిఎస్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొడంగల్ మున్సిపల్ మూడవ వార్డు పరిధిలోని పాతకొడంగల్ తండాలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ హజరైయ్యారు. పాఠశాలలో మాజీ ప్రధాని దివంగత పండిత్ జవహార్‌లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు మంజూరైన కంప్యూటర్‌లను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, అందులో భాగంగా మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో అనేక పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పరికరాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హన్మానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు శివ, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్లపల్లిలో ...**

మండల పరిధిలోని చిట్లపల్లి యుపిఎస్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాణలక్ష్మీ అధ్వర్యంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశ్యంతో పాఠశాలలో డ్రాయింగ్, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ హక్, గోవర్ధన్, నాగప్ప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**మహనీయులను ఆదర్శంగా తీసుకోండి**

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. మన కళ ఎప్పుడు గొప్పగా ఉండాలని అదేవిధంగా నమ్మకంతో ముందుకు సాగాలని ఆయన తెలిపారు. పెద్దలు తలదించుకునే విధంగా మన ప్రవర్తన ఉండకూడదని కలెక్టర్ తెలిపారు. వివాహాల విషయంలో చట్టబద్ధంగా ఉండాలని, చట్టాలకు వ్యతిరేకంగా బాల్యవివాహాలు జరిపించినట్లయితే వివాహాలను ప్రోత్సహించిన వారికి, తల్లిదండ్రులపై చట్ట రీత్యా చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. బాల్యవివాహాలు జరుగుతున్న నేపథ్యంలో డయల్ 1098 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచబడుతాయని కలెక్టర్ తెలిపారు. బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ పోషక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థినీలు తమ ఆత్మ రక్షణకై కరాటే నేర్చుకొని ప్రదర్శించడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు చేసిన కరాటే, నృత్య ప్రదర్శనలు, బాల్య వివామాలపై జరిగే నష్టాలపై బుర్ర కథ ద్వారా సూచించిన విషయాలు ఎకంతగానో ఆకట్టుకున్నాయి,. అదే విధంగా విద్యార్ధినీలు తయారు చేసిన క్రాఫ్ట్ పరికరాలను చూసి కలెక్టర్ విద్యార్ధినీలను ప్రశంసించారు. బాలల దినోత్సవం సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్ధినీలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, మెరిటోరియల్ సర్టిఫికెట్‌లను అందజేశారు.



బాలల దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొత్త కోల్కుంద కేంద్రంలో**

**మోమిన్‌పేట్, నవంబర్ 14, ప్రభాతవార్త :** మోమిన్ పేట్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల అంగన్వాడీ కేంద్రాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలి: డిఈఓ**









**ఘట్‌కేసర్, నవంబర్ 14, ప్రభాతవార్త:** నేటి బాలలే రేపటి పౌరులని విధ్యాభోధనతో వారిని ఉత్తములుగా తయారు చేయాలని మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారీ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. స్ఫూర్తి పౌండేషన్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఆట వస్తువులను

## మాదకద్రవ్యాల ముప్పుపై విద్యార్థుల్లో జాగృతి

నార్కోటిక్స్ బ్యూరో అవగాహన

**శంకరంపల్లి, నవంబరు 14, ప్రభాతవార్త:** ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు చెందిన ఆంటినార్కోటిక్ సెల్-నిరామయ తరంగ్ మరియు తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సంయుక్తంగా నిర్వహించిన మాదకద్రవ్యాల నివారణ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలు, సోషల్ మీడియా ద్వారా విస్తరిస్తున్న మాదకద్రవ్య ముప్పు, బాధ్యతాయుత నిర్ణయాల మీద అవగాహన పెంపునకు ఈ కార్యక్రమం దోహదపడింది. కార్యక్రమానికి ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ టి. కోటిరెడ్డి, టిజీఎనేబీ స్పెషల్ ఎస్పీ పి. సీతారాం, మాజీ డిజిపి టి. పి. దాస్, రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి ౖ, టిజీఎనేబీ సీనియర్ అధికారి స్టినికస్ రావు తదితరులు హాజరయ్యారు. వందేమాతరం తో కార్యక్రమం ప్రారంభమైంది. స్వాగత ప్రసంగంలో నోడల్ ఆఫీసర్ వి. మధుసూదనరావు-నిరామయ తరంగ్ లక్ష్యాలను వివరించారు. విద్యాసంస్థలు డ్రగ్ నివారణలో ముందుండాలని వైస్ ఛాన్సలర్ కోటిరెడ్డి పిలుపునిచ్చారు. యువతలో అవగాహన, క్రమశిక్షణ అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రధాన అతిథి ఎస్పీ సీతారాం మాదకద్రవ్య నెట్వర్క్‌ల పని తీరు, యువతపై వాటి ప్రభావాలను వివరించారు. చిన్న అలవాట్లు పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. మాజీ డిజిపి టి. పి. దాస్ నిజ జీవిత సంఘటనలను పంచుకున్నారు. భవిష్యత్తు కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈగిల్ ఫోర్స్ నిర్వహించిన ఇంటరాక్టివ్ యాక్టివిటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. క్రమశిక్షణ, నిర్ణయ సామర్థం, జట్టు భావంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. క్లబ్ ఐనా సభ్యులు వినీతా, కీర్తి రెడ్డి, విద్యార్థి ప్రతినిధులు హర్షిత్, శ్రేయ గుప్తా కార్యక్రమ నిర్వహణలో భాగమయ్యారు. రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి ౖ అందరికీ ధన్యవాదాలు తెలియజేయగా, జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

## ఇసుక ట్రాక్టర్ టైర్ల కింద నలిగి వ్యక్తి మృతి..!

**షాద్‌నగర్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త :** అర్ధరాత్రి ఇసుక ట్రాక్టర్ టైర్ల కింద నలిగి వ్యక్తి మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి దగ్గర చోటుచేసుకుంది.



ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్

బాలానగర్ మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన దుబ్బా బిక్షపతి అనే వ్యక్తి సూరారం వాగులో నుండి ఇసుక ఫరూఖ్ నగర్ మండలం చౌలపల్లి గ్రామానికి తీసుకొస్తున్న సమయంలో అర్ధరాత్రి 12 గంటల సమయంలో ట్రాక్టర్ పై నుండి టైర్ల క్రింద పడడంతో టైర్లు బిక్షపతి పై వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులగోడును పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్

-ఋణమాఫీ అమలులో విఫలం: ప్రవీణ్

**ఘట్‌కేసర్, నవంబరు 14, ప్రభాతవార్త :** రైతుల సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి అవలంభిస్తుందని మండల బిజెపి మాజీ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు విమర్శించారు. ఘట్‌కేసర్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి విస్మరించారని, ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో ఋణాలు పొందిన 1189 మంది రైతులకు ప్రభుత్వం ఇప్పటివరకు ఋణమాఫీ చేయకుండా జూబ్లీహిల్స్ గెలుపు సంబరాలు చేసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. రైతుల ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ ఋణమాఫీ అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని సంబరాలు, ఆర్బాటాలు మాజీ రైతుల సమస్యలను పరిష్కరించాలని హామీలను విస్మరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

## అనంతగిరి కిటకిట

(మొదటి పేజీ తరువాయి)

బూనేటి మారుతీ కిరణ్ మాట్లాడుతూ, హిందువులపై జరుగుతున్న దాడుల ౦ అరికట్టాలంటే ప్రతి దాడులు అవసరమని అన్నారు. హిందూ దర్మ పోరాటం కోసం తన వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. హిందువులు వ్యాపార అభివృద్ధి, నాయకత్వ ఎదుగుదలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గిరి ప్రదక్షిణ రూపకర్తలు, హిందూ జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి , తాపస్ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, టీయూ డబ్ల్యుజే వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు, హిందూ జనశక్తి జిల్లా అధ్యక్షులు సారా జగన్, నాయకులు, వడ్ల నందు, శ్రీధర్ రెడ్డి, పాండుగౌడ్, శ్రీదేవి, వివిద హిందూ సంఘాల నాయకులు, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గ అభివృద్ధికి పరితపిస్తా

(మొదటి పేజీ తరువాయి)

పరిగికి మరిన్ని నిధులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.. పరిగి పట్టణంలో అధునాతనమైన పార్కు నిర్మిస్తున్నామని, జాఫర్ పల్లి వద్ద 140 ఎకరాల్లో అర్బన్ పార్కును నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.. పరిగి కి దగ్గరగా ఉన్న లక్నాపూర్ ప్రాజెక్టులో టూరిజం ఏర్పాటు చేయుటకు రూ 5 కోట్లను మంజూరు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, దాంట్లో ముందుగా రూ.2 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. ముందు ముందు హెచ్.ఎం.డి.ఎ ఆధ్వర్యంలో మరిన్ని ప్రతిపాదనలు చేస్తామన్నారు. రంగాపూర్ నుండి రేడియల్ రోడ్డును ఔటర్ రింగు రోడ్డుకు అనుసంధానం చేయడానికి ప్రణాళికలు చేయాలని అధికారులకు సూచించామని తెలిపారు. అదే విధంగా హైబ్రిడ్ గోల్డ్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేశామన్నారు... రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం పరిగి ప్రాంతం వరకు వచ్చిందని , రేడియల్ రోడ్డును లగచర్ల వరకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రహదారి నిర్మాణానికి అడ్డంకులు తొలిగేలా కృషి చేశానని అన్నారు. దురదృష్టవశాత్తు జరిగిన చేవెళ్ల-మీర్జాపూర్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేసిందని, క్షతగాత్రులకు అన్ని విధాలుగా వైద్య చికిత్స అందజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా రహదారి పనులను వేగవంతం చేసేలా అధికారులకు సూచించామన్నారు. రోడ్ల భద్రత పట్ల చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

I, BUNATI SHIVA KUMAR GOUD S/o. LACHAPPA BALAIAH GOUD BUNATI and CHANDRAKALA BUNATI spouse of JYOTHI BUNATI R/o 1-111, Pedda Gollapally, Shamshabad, R.R. District, TG-501218 have changed my name as BUNETI SHIVA KUMAR GOUD S/o BALAIAH GOUD BUNETI and CHANDRAKALA BUNETI spouse of JYOTHI BUNETI for all records purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# యువత క్రీడల్లో రాణించాలి

**తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేణారెడ్డి**

**సీనియర్ అంతర్ జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం**

**మేడ్చల్, నవంబరు 14, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ పరిధి కిష్టాపూర్‌లో గల మల్లారెడ్డి మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో వేముల రాఘవరెడ్డి, లక్ష్మమ్మ మెమోరియల్ సౌజన్యంతో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ సీనియర్ అంతర్ జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్‌ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేణారెడ్డి ప్రారంభించారు. యువత క్రీడల పట్ల ఆసక్తిని కనబర్చి చదువుతో పాటు ఆటల్లో రాణించాలని ఈ సందర్భంగా శివసేణారెడ్డి సూచించారు. ఆటలతో మానసిక ఉల్లాసంతో పాటు సాధించాలనే తపన, పోటీ తత్వం, ఐక్యతా భావం, లక్ష్యం తదితర విషయాలు అలవడుతాయని తెలిపారు. సెల్‌ఫోన్, టీవీల వల్ల నేటి యువత ఆటలకు దూరమయ్యారని, దీంతో వారి జీవితంలో పోటీ తత్వం లేకుండా పోతుందని అన్నారు. ప్రతి యువకుడు ఆటల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఏసీపీ శంకర్‌రెడ్డి, ఒలంపిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి మల్లారెడ్డి, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, కళాశాల చైర్మన్ వేముల మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


అంతర్ జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు


గర్భిణిస్త్రీలకు, ఎఎన్ఎంలకు 102 పై అవగాహన కల్పిస్తున్న వైద్యఅధికారి కిరణ్ గౌడ్

## 102 వాహన సేవలు సద్వినియోనం చేసుకోవాలి

**మండల వైద్యఅధికారి కిరణ్ గౌడ్ ఫైలెట్ ప్రభాకర్**

**కుల్కచర్ల, నవంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల కోసం ప్రారంభించిన అమ్మఒడి -102వాహన సదుపాయాలను గ్రామీణ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యఅధికారి కిరణ్ గౌడ్ఫైలేట్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆసుపత్రికి వచ్చిన గర్భిణిస్త్రీలకు, ఎఎన్ఎంలకు అమ్మఒడి -102వాహన సదుపాయాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల కోసం ప్రారంభించినట్లు తెలిపారు. అమ్మఒడి -102వాహనాన్ని గర్భిణిస్త్రీలు డెలివరి కంటే ముందు ఆసుపత్రి వచ్చే సమయంలో, డెలివరి ఇయిన తర్వాత తల్లిబిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకుఈ ఉచిత వాహనాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధురి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే

**పాఠశాల ఛైర్మన్ శ్రీలత**


ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

**కుల్కచర్ల, నవంబరు 14 ప్రభాతవార్త:** పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉటుందని పాఠశాల ఛైర్మన్ శ్రీలత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పిరంపల్లి ప్రభుత్వ పాఠశాల్లో స్వయం పరిపాలన దినోత్స వాన్ని ఘనంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధానో పాధ్యాయురాలు అలవేలు, తోటి ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తా

**చౌడపూర్ మండల తహాశీల్దారు వెంకటేశ్వర్లు**

**చౌడపూర్, నవంబరు 14,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల నూతన తహాశీల్దారుగా వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సచివాలయంలో ఉన్నతా విద్యాశాఖలో విధులు నిర్వర్తిస్తూ, బదిలీపై మండల తహాశీల్దారుగా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తానని, రైతుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది అయనను సన్మానించారు.


బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న దృశ్యం

## ఈనెల 18 నుంచి అన్నదానం

**షాద్‌నగర్ టౌన్, నవంబరు 14,ప్రభాతవార్త :** అయ్యప్ప మాలధ్దరించిన భక్తులకు పట్టణంలోని శ్రీ శివమాలది గీత అయ్యప్ప మందిరంలో ఈనెల 18 నుంచి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు శుక్రవారం తెలిపారు. ప్రతి ఏటా స్వాములకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి సేవించడంలో ఆలయ అభివృద్ధి కమిటీకి అన్నదాతలు, భక్తులు, మాలధారణ చేసిన స్వాముల సహకారం మరువలేనిది. పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు తరలివచ్చే ఇట్టి అన్నదాన కార్యక్రమంలోనూ, పూజాది, ఇతర సేవా కార్యక్రమాల్లోనూ తమ విలువైన సేవలను అందించాలని కోరారు.


పట్టణంలోని శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరం

## న్యాయవాదుల రక్షణకు చట్టం తేవాలి

**కొడంగల్ రూరల్, నవంబరు 14,ప్రభాతవార్త :** న్యాయవాదుల రక్షణ కోసం చట్టం తేవాలని న్యాయవాదులు కోరారు. అలంపూర్ టు హైదరాబాద్ పాదయాత్ర నిర్వహించిన జోగులాంబ జిల్లా అలంపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులకు మద్దతుగా కొడంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం చట్టం రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, ఏవీ.ఆనంద్, మురళీమోహన్ నామాజీ, రాములు, కృష్ణయ్య, రమేశ్, మోహిద్, రవీందర్‌నాయక్, సురేశ్ పాల్గొన్నారు.

## మండలంలో రాష్ట్ర విద్యాకమిషన్ అధికారుల పర్యటన

**-సైనిక్ స్కూల్, జవహర్ లాల్ నెహ్రూ నవోదయ పాఠశాలల నిర్మాణం కొరకు స్థల పరిశీలన..**

**దుద్యాల్, నవంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ అధికారులు శుక్రవారం మండలంలో పర్యటించారు. కొడంగల్ నియోజకవర్గానికి మంజూరైన సైనిక్ స్కూల్, జవహర్లాల్ నెహ్రూ నవోదయ ఎతశాల నిర్మాణం కొరకు స్థల పరిశీలినకు వచ్చారు. దుద్యాల్ మండల పరిధిలోని హకీంపేట్ లో సైనిక్ స్కూల్ నిర్మాణానికి, కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పాతకొడంగల్ సమీపంలో జవహర్ లాల్ నెహ్రూ నవోదయ పాఠశాల నిర్మాణం కొరకు స్థల పరిశీలిన చేశారు. హకీంపేట్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఎడ్యుకేషన్ హబ్ కు కేటాయించిన 25 ఎకరాల స్థలంలోని సైనిక్ స్కూల్ ఏర్పాటుకు సన్నహాలు చేస్తున్నారు. పాఠశాల నిర్మాణానికి ఎన్ని ఎకరాలు అవసరం అవుతుందనే విషయాన్ని పరిశీలించారు. అలాగే జవహర్లాల్ నెహ్రూ నవోదయ పాఠశాల నిర్మాణాకి పాతకొడంగల్లో సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలం అ నుకూలంగా ఉందా? సరిపడంత ఉందా అనే కోణంలో అధికారులు పరిశీలించారు. పూర్తి స్థాయి నివేధిక ు అధికారులు తీసుకున్నారు. అధికారుల ఆకస్మిక పరిశీలిన చూస్తే త్వరలోనే విద్యా సంస్థల నిర్మాణాలు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిశీలనకు వచ్చిన వారిలో రాష్ట విద్యాశాఖ కమిషన్ అడిషనల్ డైరెక్టర్ రమణ కుమార్, జేడీ మంథన్ మోహన్, ఆర్జెడీ విజయలక్ష్మి, డీఈవో రేణుకాదేవి, కమిషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


పాఠశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

### రూ.50 వేల ఖర్చుతో పాఠశాలలో వివిధ వసతులు ఏర్పాటు

**దుద్యాల్, నవంబరు 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కుదురుమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో చందాలు వేసుకుని పాఠశాలలో వివిద సౌకర్యాల ు శుక్రవారం ఏర్పాటు చేశారు. పాఠశాలలో గత కొంత కాలంగా తాగునీటి ఇబ్బందులు ఉండేవి.

గతంలో బోరు వేసి మోటర్ బిగించకపోవడంతో బోరు వృధాగానే ఉండిపోయింది.. మధ్యాహ్న భోజన సమయంలో తాగునీటి కొరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల ు గుర్తించి రూ.20 వేలతో ూతన సింగిల్ ఫేజ్ మోటరు ఏర్పాటు చేశారు. అలాగే రెండు పాఠశాలల విద్యార్థులకు (బాలురకు, బాలికలకు) వేర్వేరుగా మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా చేపట్టడంతో వాటికి మరమత్తులు చేపించారు. పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు, సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు సైతం చేపించారు. వీటన్నింటికి మరో రూ.30 వేలు ఖర్చు అయ్యాయి. ఏర్పాటు చేసిన వీటన్నింటిన శుక్రవారం దుద్యాల్, దౌల్తాబాద్ మండల విద్యాధికారులు విజయ రామారావు, వెంకట స్వామిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులకు అవసరాల ు గుర్తించి రెండు పాఠశాలల ఉపాధ్యాయులు కలిసికట్టుగా చందాలు వేసుకుని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు భవిష్యత్ ను అలోచించి గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్ లు కూడ ఏర్పాటు చేసుకోవడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఉపాధ్యాయులు పలు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే ల్యాబ్ ద్వారా విషయ అవగాహన పూర్తి స్థాయిలో అందుతుందన్నారు. ఏదైన పీరియడ్ ఖాళీగా ఉంటే గ్రంథాలయానికి వెళ్లి కావల్సిన సమాచారాన్ని పుస్తకాలు ుండి సేకరించుకుని నేర్చుకోవచ్చని తెలిపారు. అనంతరం బాలల దినోత్స వ వేడుకల ు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూర్ణచందర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.గ


బోరు మోటారును ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

## కొడంగల్ అభివృద్దిపై చిత్తశుద్ది ఏది..?

**కొడంగల్, నవంబరు 14, ప్రభాతవార్త :** కొడంగల్ అభివృద్దిపై ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ది లేదని కెడిపి,జేఏసీ కోకన్వీనర్ గంటి సురేష్‌కుమార్ అన్నారు. విద్యా సంస్థలను కొడంగల్ నుండి తరలించ వద్దని డిమాండ్‌తో శుక్రవారం మండల పరిధిలోని చిట్లపల్లి ,ఖాజాఅహ్మద్‌పల్లి తదితర గ్రామాల్లో గోడపత్రిక విడుదల చేసి మాట్లా డారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా కొడంగల్ మండలంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించకుండా ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి ఎన్నికల్లో గెలిచిన అంతరం కాలయాపన చేస్తున్నారు తప్ప అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించకపోవడం చూస్తుంటే కొడంగల్‌పై ముఖ్యమంత్రి చిత్తశుద్ది అర్థమవుతుందని అన్నారు. మెడికల్ కళాశాల ,సమీకృత గురుకులాలు తీసుకువచ్చి ఇతర నప్రాంతాలకు తరలించడం ఏంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయంలో అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు పాత కొడంగల్‌లో నాలుగు గురుకులాలు ఉన్నాయని రెండున్న కోట్ల రూపాయల నిధులు రోడ్డు కోసం కేటాయించాలని ప్రతిపాదన చెయ్యలేదా అలాగే పాతకొడంగల్ చెరువుకట్టను మినీ ట్యాంక్ బండ్‌గా చేయాలని చెప్పి తీరా హాస్టల్‌ను తరలించడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకవైపు కొడంగల్ అభివృద్దిఆ చేస్తున్నామని చెప్పడం తప్ప ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలను తరలించకుండా మరికొన్ని విద్యా సంస్థలను తీసుకువచ్చి కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కెడిపి, జేఏసీ నాయకులు మాసాని వెంకటయ్య,సూర్యానాయక్,కిష్టప్ప, అశోక్,ప్రకాష్, కిషన్‌చ, వాజిద్, భీమప్ప, మల్లేష్, శంకర్, రాములు, పకీరప్ప, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసిల హక్కుల సాధనకు అందరూ ఏకం కావాలి

**బిసి 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి నాయకులు**

**షాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** బిసిలు తమ హక్కుల సాధన కోసం అందరూ ఏకతాటిపైకి రావాలని బిసి 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి నాయకులు అన్నారు. షాబాద్ లో బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో 34వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ.. బిసిలు తమ న్యాయమైన హక్కులను రిజర్వేషన్లను సాధించుకోవడానికి ఈ నెల 15న కామారెడ్డిలో చేపడుతున్న బిసి ఆక్రోష సభకు పార్టీలకతీతంగా బహుజనులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వాల మెడలు వంచి తమ న్యాయమైన హక్కులు సాధించుకోవడానికి అందరూ నడుము కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపోలు నర్సింలు, తమ్మలి రవీందర్, ఒగ్గు రాజు, జడల రాజేందర్ గౌడ్, గడ్డం చంద్రయ్య, రాము, రమేష్ యాదవ్, గౌరీశ్వర్, అన్వర్, చెన్నయ్య, గౌతమ్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.


రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నాయకులు



## యువత స్వయం ఉపాధితో రాణించాలి

**మాడ్గుల ఎస్సై నాగరాజుగౌడ్**

**మాడ్గుల, నవంబరు 14,ప్రభాత వార్త:** యువత జీవితంలో రాణించేందుకు అక్రమ మార్గాలలో వెళ్లకుండా స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఎస్సై నాగరాజ్ గౌడ్ సూచించారు. మండలంలోని నాగిళ్ల గ్రామంలో గ్రామానికి చెందిన పోలే నరసింహ స్వయం ఉపాధి కోసం సొంతంగా ఏర్పాటు చేసుకున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, గ్రామ నాయకులు, యువకులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సంపాదన కోసం అక్రమ మార్గంలో వెళ్లకుండా స్వయం ఉపాధి మార్గాలను ఏర్పాటు చేసుకొని, ప్రభుత్వ రాయితీ పథకాలను ఉపయోగించుకొని జీవితంలో ఎదగాలని కోరారు కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉడతల యాదయ్య, మాజీ ఎంపీటీసీ సురమళ్ళ సత్తయ్య, పాలకూరల బాలరాజ్, ఉప సర్పంచ్ బర్రె శ్రీశైలం, నాయకులు వెంకటయ్య, యాదయ్య ,సత్యనారి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోరుతో పోయేదాన్ని గొడ్డలి వరకు తెచ్చేదే బర్క కృష్ణ

**బిసి సేన నాయకులు**

**షాద్‌నగర్, నవంబరు 14,ప్రభాత వార్త:** బీసీలను ఐక్యతపైకి తీసుకువచ్చి వారిని అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన సంఘమే బీసీలను నిర్లక్షి ్యంగా నిరాదరణకు గురిచేసి సంఘాల నుండి తొలగిస్తారా..? ఎవరు తప్పు చేస్తే ఎవరిని శిక్షి స్తారు..? సంఘంలో ఒక్క మహిళ మాటలు పట్టుకుని వందల మంది నాయకులను దూరం చేసుకునే దౌర్భాగ్య పరిస్థితి ఎందుకు వచ్చింది..? నడిపించేవాడు నాయకుడు అవుతాడు.. కానీ సంఘంలో చీలిక తెచ్చి సొంత నాయకులని బహిష్కరణ చేస్తే అతడు నాయకుడు ఎలా అవుతాడు..? తన సొంత గ్రామంలోని వార్డు మెంబరుగా పోటీ చేసి గెలిస్తే మా గుండు కొట్టుకుంటాం అతన్ని తీసుకువచ్చి ఇక్కడ అందలం ఎక్కించాం.. ఇప్పుడు మేమే అతని బహిష్కరిస్తున్నాం.. అంటూ బిసి సేన నాయకులు అదేవిధంగా ఇటీవల సంఘం నుండి బహిష్కరణ అయిన షాద్ నగర్ బీసీ నాయకులు మీడియా ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు. షాద్ నగర్ బిసి సేన నాయకులు మరియు బహిష్కరణ గురైన నాయకులు కత్తి చంద్రశేఖర అప్ప, మేకల వెంకటేష్, జివ్వ సుధాకర్, స్రవంతి, శంకర్, ఆవుల ఆంజనేయులు, జలజ, నర్సింలు తదితరులు మీడియా సమావేశంలో శుక్రవారం మాట్లాడారు. ..నీ బెదిరింపులకు భయపడం కత్తి చంద్రశేఖరప్ప..బిసి సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ నియంతృత్వ పోకడలతో సంఘం చీలిపోయిందని ఇప్పుడు సంఘం నుండి బయటికి రావాలని భావిస్తున్న నాయకులను ఆయన బెదిరింపులకు గురి చేస్తున్నాడని వారి బెదిరింపులకు ఇక్కడ ఎవరు భయపడేవారు లేరని బిసి సేన బహిష్కృత నేత కత్తి చంద్రశేఖర అప్ప అన్నారు. సంఘాన్ని ఇక్కడ స్థాపించినప్పుడు తను ఎంతో కష్టపడి ఎంతోమందిని సంఘంలోకి చేర్పించాను అని రాత్రింబవళ్లు సొంత ఖర్చులు పెట్టుకుని సంఘాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. సంఘం అంటే అన్ని వర్గాల కలయికని కానీ ఓ వర్గాన్ని ప్రోత్సహిస్తూ మిగతా వారిని పక్కన పెట్టి నియంతృత్వ పోకడలు పోతున్నాడని బర్క కృష్ణ యాదవ్ పై మండిపడ్డారు. షాబాద్ నుండి ఇక్కడికి వచ్చినప్పుడు ఒక చేరిక ఆయన చేయించలేదని ఎంతో కష్టపడి సంఘాన్ని ఇక్కడ అభివృద్ధి చేశామని తెలిపారు. ఎవరు మాటలు విని సంఘాన్ని చీల్చి బర్క కృష్ణ యాదవ్ తప్పు చేశాడని అన్నారు. ఇప్పుడు బక్క కృష్ణ యాదవ్ బెదిరింపులకు ఎవరు భయపడి ప్రసక్తి లేదని హెచ్చరించారు. ..గోరుతో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చాడు చంద్రశేఖర్.. బర్క కృష్ణ యాదవ్ గోరితో పోయేదాన్ని సంఘంలో గొడ్డలి దాకా తెచ్చాడని చిన్న విషయం కూర్చుని మాట్లాడితే పోయేదాన్ని సస్పెన్షన్ల వరకు తీసుకువచ్చి సంఘాన్ని బ్రష్టు పట్టించాడని సంఘం నాయకుడు చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. సబ్బండ కులాల వారు సంఘంలో ఉంటే అది గిట్టగా కేవలం తన వర్గానికి చెందిన వారిని నలుగురిని వెనకేసుకొని సంఘం నడుపుతున్నాడని సంఘంలో ఆ నలుగురి ఇప్పుడు దిక్కయ్యారని ఎద్దేవా చేశారు. బర్క కృష్ణ యాదవ్, సదర్ శ్రీను, జయ, గిరి మాత్రమే సంఘానికి దిక్కని ఆ నలుగురే బిసి సేన నా అని విలేకరుల సమావేశంలో నిలదీశారు. మీది షాబాద్ మాది షాద్ నగర్.. మమ్మల్ని బహిష్కరించడానికి నీవెవరు నిన్నే మేము అందరం బహిష్కరిస్తున్నాం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## శ్రీనివాస్ వర్మను అరెస్టు చేసి కేసు నమోదు చేయాలి

**పి. శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్**

**చేవెళ్ల , నవంబరు 14,ప్రభాత వార్త:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీ.డీ.ఎస్.యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పీ.డీ.ఎస్.యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్ లు మాట్లాడుతూ ,హన్మకొండలో ఉన్నా స్టైల్ డీజీ స్కూల్ పై చర్యలు తీసుకోని, చైర్మన్ శ్రీనివాస్ వర్మను అరెస్టు చేసి కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. ఈ మధ్యలో హన్మకొండ నగరంలో ఉన్నా ప్రవేట్ పాఠశాలలలో తరుచుగా సంభవిస్తున్న విద్యార్థి మరణాలకు గల కారణాలు తెలుసుకునేందుకు వెళుతున్న వరంగల్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులైన గుజ్జుల అజయ్,మర్రి మహేష్ లు వెళ్లగా అక్కడున్న చైర్మన్ శ్రీనివాస్ వర్మ వీరిపట్ల దురుసుగా ప్రవర్తించి,బూతులతో తిడుతూన్నా సందర్భంలో ఎందుకు దూర్భాషలాడుతున్నారని అడిగినందుకు,నేరుగా చైర్మనే భౌతిక దాడికి దిగి గుజ్జుల అజయ్,మర్రి మహేష్లను తీవ్రంగా గాయపరచడం జరిగింది. ఈ భౌతిక దాడి స్వయంగా తానే చేసి,మరల వారే మాపై దాడి చేసారా అని నిస్సిగ్గుగా పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడన్ని విప్లవ విద్యార్థి సంఘమైన పీ.డీ.ఎస్.యూ గా తీవ్రంగా ఖండిస్తూ, తక్షణమే చైర్మన్ శ్రీనివాస్ వర్మను అరెస్టు చేసి కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డయాబెటిస్ దినోత్సవంపై వైద్య సిబ్బంది ర్యాలీ

**దోమ. నవంబరు 14,ప్రభాత వార్త:** ప్రపంచ డయాబెటీస్ దినోత్సవం సందర్భముగ శుక్రవారం నాడు దోమ మండల కేంద్రములో వైద్య సిబ్బంది మెన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగ దోమ వైద్యాదికారి రజిత మాట్లాడుతూ ప్రజలందరు తప్పని సరిగా వ్యాయామం చేయాలని, నడవ డం, శారీరకశ్రమ చేయాలని ఈ విధంగా చేస్తే మధుమేహాన్ని తప్పక నియంత్రించవచ్చని సూచించారు. ఆసుపత్రిల చుట్టు తిరగకుండారోగాల బారిన పడ కుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో సిఎచ్ఓ విజయలక్ష్మి, ఎంపిఎచ్ఇఓ ప్రభులింగం, పల్లెదావఖానా మెడికల్ అదికారి అఖిల్, డాక్టర్ సాయితేజ, సూపర్‌వైజర్స్ ,సిబ్బంది ,ఏఎన్ఎంలు ,ఆశావర్కర్లు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న దోమ వైద్యసిబ్బంది


మండల విద్యాధికారి మనోహర్ చేతుల మీదుగా రూ74 వేలను అందజేస్తున్న బొబ్బిలి ప్రవీణ్ కుమార్

## బొబ్బిలి ప్రవీణ్ ఔదార్యం..!

**పేద విద్యార్థుల ఫీజులు చెల్లింపు**

**షాద్‌నగర్, నవంబరు 14,ప్రభాత వార్త:** షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, కోకో ప్లామ్ రిసార్ట్ అధినేత బొబ్బిలి ప్రవీణ్ కుమార్ ఎంతో ఒదార్యంతో పేద విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు చెల్లించారు. శుక్రవారం ఫరూక్ నగర్ మండల విద్యాశాఖ అధికారి మనోహర్ చేతుల మీదుగా 74 వేల రూపాయలను బ్రిలియంట్ పాఠశాల యజమాని ప్రభాకర్ రెడ్డికి అందజేశారు. బ్రిలియంట్ పాఠశాలలు ప్రైవేట్ విద్యను అభ్యసిస్తున్న ముగ్గురు పేద విద్యార్థుల ఫీజులను బొబ్బిలి ప్రవీణ్ చెల్లించారు. పేద విద్యార్థుల అవసరాల దృష్టిలో పెట్టుకొని తన వంతు సహకారంగా ఎంతో సహృదయంతో ఫీజులు చెల్లించిన బొబ్బిలి ప్రవీణ్ ను ఎంఈఓ మనోహర్ అదే విధంగా బ్రిలియంట్ పాఠశాల యజమాని ప్రభాకర్ రెడ్డిలు అభినందించారు. మానవసేవే మాధవసేవగా భావించి బొబ్బిలి ప్రవీణ్ ఎన్నోసేవ సామాజిక కార్యక్రమాలు చేపడుతుండడం అభినందినీయమని వారు కొనియాడారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**మేడ్చల్ ఏసిపి శంకర్‌రెడ్డి**

**మేడ్చల్‌లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు**

**మేడ్చల్, నవంబరు 14, ప్రభాతవార్త :** గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే ఆలయాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంచుకోవాలని మేడ్చల్ ఏసిపి శంకర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్‌లోని జిల్లా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను శుక్రవారం ప్రారభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసిపి ఉత్స వాలను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదువుకునే అలవాటు చేసుకుని విజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలిపారు. గ్రంథాలయాల్లో ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక, విజ్ఞాన, విషయ సంబంధిత పుస్తకాలు ఎన్నో ఉంటాయని వాటిని చదివి మన దేశ చరిత్ర, ఇతిహాసాలు, పురాణాలు, గొప్పవారి జీవితాలను తెలుసుకోవాలని అన్నారు. గ్రంథాలయాలు విద్యార్థుల చదువులో నైపుణ్య అభివృద్ధికి గ్రంథాలయాలు ఉపయోగపడుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహ్లు యాదవ్, మేడ్చల్ సిఐ సత్యనారాయణ, సాహితి వేత్త రఘురాం పాటిల్, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లోని జిల్లా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన ఏసిపి శంకర్‌రెడ్డి

## కెఆర్ స్టడీ సర్కిల్‌లో టెట్ ఉచిత అవగాహన సదస్సు

**వికారాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ నేపథ్యంలో, ఏకెఆర్ స్టడీ సర్కిల్ ఉచిత అవగాహన సదస్సుల ు నిర్వహించనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.వి.రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులు ఈ నెల 18, 19, 20 తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి పొందిన లెజెండరీ ఫ్యాకల్టీలు పాల్గొని, అభ్యర్థులకు పూర్తి మార్గదర్శకత కల్పిస్తారని తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ఇంగ్లీష్ నిపుణులు రాజేంద్రచారి, శ్రీకాకుళం కు చెందిన మెతడాలజీ ఫ్యాకల్టీ రవి, వైజాగ్ కు చెందిన సైకాలజీ నిపుణులు శివ పల్లి సార్‌సదస్సుకు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## ఉసిరికి భక్తిని

**..పచ్చని చెట్ల మధ్య చక్కని విందు**
**.. ప్రశాంత్‌నగర్, సుభాష్‌నగర్ పార్కులో వనమహోత్సవం**


పూజలు చేస్తున్న మహిళలు

# కార్తీక సమారాధన..



**షాద్‌నగర్, నవంబరు 14, ప్రభాతవార్త :** భక్తిశ్రద్ధలతో మహిళల పూజలు.. చిన్నారుల సరదా ఆటలు.. కాలనీవాసుల భోజనాల ఏర్పాట్లు.. పచ్చని చెట్ల కింద చక్కని విందుతో భోజనాలు.. కార్తీక సమారాధనలో భాగంగా పట్టణంలోని ఏడో వార్డులో గల ప్రశాంత్ నగర్, సుభాష్ నగర్ కాలనీల మధ్య గల పార్కులో కనిపించిన దృశ్యమిది. ఉసిరి చెట్టును పూజించి వ్రత కథను వినిపించారు. అనంతరం కాలనీవాసులు మహిళలకు భోజనం ఏర్పాటు చేశారు. పచ్చని చెట్ల కింద వనభోజనాలు చేసి కార్యక్రమాన్ని ముగించారు. కాలనీవాసులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సర్వత్రా జూబ్లి సంబురాలు

## విజయోత్సాహంలో కాంగ్రెస్ నేతలు


కుల్కచర్లలో సంబురాలు కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్లలో ...**

**కుల్కచర్ల, నవంబరు 14 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్బంగా కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు ఆధ్వర్యంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ పిఎసిఎస్ ఛైర్మన్ కనకం మొగులయ్య పార్టీ నాయకులతో కలిసి కల్కచర్ల ప్రధాన చౌరస్తాలో స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం హస్తం పార్టీ శ్రేణులు సంబురాల్లో మునిగి పోయారు. ప్రధాన చౌరస్తాలో భారీ బాణాసంచాలు కాల్చి ఆ పార్టి నేతలు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజి అధ్యక్షులు పి. వెంకటయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,యూత్ ఆధ్యక్షులు జంగయ్య, సినియర్ నాయకులు కృష్ణరెడ్డి, వెంకటయ్య గౌడ్, జలీల్, మోర వెంకటయ్య, శ్రీనివాస్, బాబు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్‌లో ...**

**మేడ్చల్, నవంబరు 14 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంతో సాధించిన నేపథ్యంలో మేడ్చల్‌లో ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్సవాలు జరుపుకున్నారు. మేడ్చల్ పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. సమిష్టి కృషి ఫలితమే పార్టీ విషయం సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివ శంకర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమణా రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విఘ్నేష్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొడె మహేష్ కురుమ, జాకట దేవరాజ్, నాయకులు సంజీవరావు, బర్ల సంతోష్ ముదిరాజ్, దుబ్బ రామస్వామి ముదిరాజ్, రవి ముదిరాజ్, మహ్మద్ అక్రం, సాలం, రాకేష్ వంజరి, నాగరాజు గౌడ్, శ్రీధర్ కురుమ, సంతోష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, వినోద్ గౌడ్, బట్టు మధు, పత్తి శంకర్, అవినాష్, సయ్యద్ అఖిల్, శ్రీకాంత్, రంజిత్, శేఖర్, వెంకటేష్, మురళి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్‌లో సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**జిల్లేడు చౌదరి గూడెంలో...**

**జిల్లేడు చౌదరి గూడెం, నవంబరు 14 ప్రభాతవార్త:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25000 మెజార్టీతో గెలు పొందడం పట్ల జిల్లేడు చౌదరిగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న పనులను గుర్తించి జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్‌కు ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని నూతన పథకాలు అమలు చేసి రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేయనున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు, ఆంజనేయులు నరసింహులు రాజు పిట్ట రజిత, యాదగిరి, నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ విజయం ప్రజా విజయం
### కావలి చంద్రశేఖర్

**షాబాద్, నవంబరు 14 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ప్రజా విజయమని కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంపై షాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం విజయోత్సవాలు జరుపుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్, బిజెపిలు కుమ్మక్కై ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా, ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే పార్టీని గెలిపించాయని తెలిపారు. ఇప్పటికైనా బిఆర్ఎస్, బిజెపిలు బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తమ్మలి రవీందర్ మాజీ ఎంపిటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్తర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మమ్మద్ కుద్దూస్, మొహమ్మద్ అన్వర్, ఆంజనేయులు, రాహుల్, గౌరీశ్వర్ ముదిరాజ్, చెన్నయ్య, చంద్రయ్య, శేఖర్, గౌతమ్, రమేష్, రామస్వామి, షఫీ ,మల్లేష్, శ్రీనివాస్, ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


షాబాద్‌లో సంబరాలు చేసుకుంటున్న పార్టీ నాయకులు

### అహంకారాన్ని అడుగుకు తొక్కారు
### తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**కేశంపేట ,నవంబరు 14 ప్రభాతవార్త:** అహంకారాన్ని అడుగుకు తొక్కి అభివృద్ధికి జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారు.జూబ్లీహిల్స్ గెలుపుతో భారత రాష్ట్ర సమితి ఖేల్ ఖతం దుకాణం బంద్ అని కేశంపేట మండలం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ మహిళా నాయకురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల ఆమె హర్షం ప్రకటించారు. నోరు పారేసుకున్న టిఆర్ఎస్ శ్రేణులు ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు ముందుగానే కాంగ్రెస్ పార్టీ వైపు శుభ పరిణామ సంకేతాలు పంపించారని అయినా ఇది అర్థం చేసుకోలేని ప్రతిపక్ష నాయకులు నోటి దురుసుతనంతో ఎంత వస్తే అంత మాట్లాడరని చివరికి అభివృద్ధి సంక్షేమమే గెలిచిందన్నారు. రేవంత్ రెడ్డి వ్యూహం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి కార్యకర్త పట్టుదల కలిసి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఘన విజయం సాధించిందని ఇది సమిష్టి విజయం అని ఈ గెలుపులో పాలుపంచుకున్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ప్రభుత్వానికి అందరికీ ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .


ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్న మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

### అభివృద్ధికి పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ప్రజలు
### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీస కరుణాకర్ రెడ్డి

**కేశంపేట ,నవంబరు 14 ప్రభాతవార్త:** అభివృద్ధి పనులకు అండగా నిలిచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో ఎమ్మెల్యే గా జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించుకోవడం తో అంబరాన్నంటిన కాంగ్రెస్ గెలుపు సంబరాలు ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామ ముఖ్య కూడలి లో బాణసంచాలు కాల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటిరెడ్డి వెంకట్ రెడ్డి,గుత్తి శేఖర్, లాలమెని చంద్రయ్య,డాక్టర్ వెంకటేష్, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బాషమెని శేఖర్, గొసికే కృష్ణయ్య,రవినాయక్, కిషన్ నాయక్,సక్రునాయక్, తదితరులు పాల్గొన్నారు.


కేశంపేటలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలు

**కేశంపేట ,నవంబరు 14 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం అహంకారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు మధ్య జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అభివృద్ధి పనులకు అండగా నిలిచిన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం తెలిపారు.ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అభివృద్ధి పనుల్లో దూసుకుపోతుందని అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం తో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎన్నికల ప్రచారంలో గెలుపొందేందుకు ఎత్తులు వేసి చిత్తయిపోయారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీసా కరుణాకర్ రెడ్డి, కేశంపేట బీసీ సెల్ మండల అధ్యక్షుడు రావుల పెంటయ్య ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అనసూయ, కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండలం మహిళా అధ్యక్షురాలు గుండె రాణి, కోడూరు రాములు, తైద పర్వతాలు, గోపాల్, ప్రకాష్ గౌడ్, భీమయ్య, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు.


అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు

### బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

**యాచారం,నవంబరు 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన నిరుపదలకే అందుతున్నాయని యాచారం మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ మాట్లాడుతూ..జూబ్లీ హిల్స్ లో జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ను పార్టీకి ప్రజలు ఘన మద్దతు తెలిపారని అన్నారు. గత 23 నెలలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల విశ్వాసమే ఈ విజయం దారి చూపిందని,ప్రతి రోజూ ప్రభుత్వానికి ఎదురుగా వచ్చిన సవాళ్లు, ప్రతి పక్షం చేసిన ఆరోపణలు ప్రజల నిర్ణయాన్ని మార్చలేక పోయిందన్నారు. జూబ్లీ హిల్స్ ఓటర్లు చెప్పింది ఒకే మాట నిజాయితీ, అభివృద్ధి, ప్రజాసేవే మనకు ముఖ్యము.ఈ ఫలితం కేవలం ఉపఎన్నిక మాత్రమే కాదు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఎ ఎన్నికలు జరిగినా గ్రామస్థాయి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు ప్రజలు అభివృద్ధి పట్ల కట్టుబడిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వగలమని స్పష్టం చేశారని ధీమా వ్యక్తం చేశారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో అధిక సంఖ్యలో అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చాటాలని కోరారు


యాచారం మాజీ ఎంపీపీ రమావత్ శ్రీనివాస్ నాయక్

## జయహో వీర్లపల్లిశంకర్..!

### ఎమ్మెల్యేను భుజాలపైకి ఎత్తుకున్న. కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల బాల్‌రెడ్డి

**నందిగామ, నవంబరు 14 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ భారీ మెజార్టీ తో నిలుపొందడం పట్ల నందిగామలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింహులు ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. అభిమాన నేత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నందిగామ కు చేరుకోగానే కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతూ తన భుజాలపైకి ఎత్తుకున్నారు. దీంతో అక్కడున్న కార్యకర్తలు శంకరన్న జిందాబాద్.. రేవంతన్న నాయకత్వం వర్ధిల్లాలంటూ పార్టీ జెండాలు చేత పట్టుకొని నినాదాలు చేశారు. కార్యకర్తలు టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తో పాటు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, చాకలి నరసింహులు, పిట్టల రాములు, చించేటి కృష్ణ, బీ జంగయ్య గౌడ్, అబ్దుల్ గని, అంజయ్య, టైలర్ కృష్ణ, సీతారాం, తడకల జంగయ్య తదితరులున్నారు.


నందిగామలో ఎమ్మెల్యే తో కలిసి సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు


నర్సప్పగూడలో మాట్లాడుతున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు శంకరమ్మ.

### ఏళ్ళనాటి కోరిక.. నెరవేరిన వేళ
### సొంతింటి కల నెరవేర్చినందుకు ఎమ్మెల్యేను దీవించిన శంకరమ్మ

**నందిగామ, నవంబరు 14 ప్రభాతవార్త:** ఎండకు..ఎండినం..వానకు తడిసన్ని..చలికి వణికిన్న,గత 20 ఏళ్లుగా బాధలను అనుభవించాము ఎరోజు ఏ ఒక్క నాయకుడు మమ్మల్ని పట్టించుకోలేదు. మా ఎమ్మెల్యే శంకర్ దేవుని రూపంలో వచ్చి మాకు ఇల్లు ఇచ్చాడు. ఈ రోజు మాకు ఆనందంగా ఉంది. మా పెద్ద కొడుకులా వచ్చి నిలువ నీడలేని మాకు ఇచ్చావు అని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు నీరటి శంకరమ్మ కళ్ళనిండ ఆనంద బాష్పాలతో ఉద్వేగంగా మాట్లాడారు. పక్కనే ఉన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకరమ్మ తలపై ప్రేమతో ఆధైర్య పడొద్దు, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, మీ ఆశీర్వాదమే మాకు శ్రీరామరక్ష అన్నారు. ఈనూతన గృహప్రవేశంతో నర్సప్పగూడలో పండగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, జంగా నరసింహులు, కావలి కృష్ణ, కొమ్ము కృష్ణ, నీరటి శేఖర్, నీరటి రవీందర్, జగ్గ శేఖర్ తదితరులున్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

### ప్రజాస్వామ్యాన్ని గెలిపించారు
### జూబ్లీహిల్స్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

**నందిగామ, నవంబరు 14 ప్రభాతవార్త:** అహంకార, దౌర్జన్యాల, పాపాల భైరవుల, నియంతృత్వ ప్రతిపక్షాల పార్టీలకు చెక్ పెట్టి ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం నందిగామ మండలం నర్సప్పగూడలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు నీరటి శంకరమ్మ గృహప్రవేశ ప్రారంభోత్సవం అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ ఎన్నికలు ప్రజా పాలనకు నిలువుటద్దమని, ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు, దౌర్జన్యాలకు పాల్పడిన ప్రజలు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు పట్టం కట్టి,సీఎం రేవంత్ రెడ్డి పాలనకు గౌరవం ఇచ్చారని ఆనందం వ్యక్తం చేశారు . ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, కావలి కృష్ణ, నీరటి రవీందర్, జగ్గ శేఖర్, మంకాల శ్రీశైలం, ఆవుల మంద శివ శంకర్ ,సాములయ్య,గుండాల వేణుగోపాల్, గుండాల శేఖర్, తదితరులు ఉన్నారు.

## నియంతృత్వానికి మరో ఓటమి

**మహేశ్వరం, నవంబరు 14 ప్రభాతవార్త :** అవినీతి, అక్రమాలకు పాల్పడిన బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ పాత విధానాలనే పాటిస్తూ అధికార పార్టీకి అభివృద్ధి చేయకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం అన్యాయమని మహేశ్వరం మండలం మాజీ ఎంపీపీ కె. రఘుమారెడ్డి మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు ఈ సందర్బంగా సీనియర్ నాయకులు మహేశ్వరం మండలం మాజీ ఎంపీపీ కె రఘుమారెడ్డి మాట్లాడుతూ... ప్రజల తీర్పును ఎవరైనా శిరసావహించాలని అన్నారు.పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దోచుకోవడమే కాకుండా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తూ,ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.ఇకనైనా బీఆర్ఎస్ఎమ్మెల్యేలమంత్రులు,ప్రజలకు అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ కు సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఘట్టుపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అంజయ్య యాదవ్,మాజీ సర్పంచ్ సాదయ్య,మాజీ గ్రామ అధ్యక్షులు లీడీ సాబేర్,సీనియర్ నాయకులు మల్లప్ప,మాజీ వార్డు నెంబర్ జంగయ్య,కొన్నింటి జంగయ్య,గ్రామ ఉపాధ్యక్షుడు ఎర్ర,సంజీవ,గోసుల వెంకట్ రెడ్డి,కుమ్మరి కుమార్,రాజేంద్రర్ గౌడ్,బొల్లెపాక గోవర్ధన్,ఎర్ర,రమేష్,మంగలి రాజు,గోసుల శేఖర్ రెడ్డి,కుమ్మరి సురేష్,ఎర్ర,స్వామి,యువ నాయకులు ఎర్ర,యాదగిరి,బొల్లెపాక జంగయ్య,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

### ఒకరికొకరు అలైబలై ఇచ్చుకుంటూ, మిఠాయిలు తినిపించుకున్నారు

**ధారూరు, నవంబరు 14 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడంతో ధారూర్ మండలంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు అలైబలై ఇచ్చుకుంటూ, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తపల్లి విజయభాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాన్సింగ్,మాజీ జడ్పీటీసీ రాములు, మాజీ పిఎసిఎస్ జైదుపల్లి హనుమంత్ రెడ్డి, ముజఫర్, సంపూర్ణ ఆనంద్,యూ ఎస్, కిరణ్, బాబ ఖాన్, పాండు, అమర్ పటేల్,దావూద్, ఎల్లయ్య, బాలకృష్ణ,అనిల్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### మోమిన్‌పేట్‌లో కాంగ్రెస్ సంబరాలు

**మోమిన్‌పేట్, నవంబరు 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నేడు నగరంలోని జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించడంతో మోమిన్ పేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున సంబురాలు చేసుకుని, మిఠాయిలు పంచుకొని, టపాసులు కాలుస్తూ జై కాంగ్రెస్, జై రేవంతన్న, జై ప్రసాదన్న అంటు నినాదాలు చేస్తూ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు.



### మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో
### అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు

**ఘట్‌కేసర్, నవంబరు 14 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో ఘట్‌కేసర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి పూలదండ బాణాసంచా కాల్చారు. జైకాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ఉందని ముత్యాలుయాదవ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ 24,729 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ బత్తుల రామలింగంగౌడ్, సహకార సంఘం మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, బొక్క ప్రభాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, వి.బి.వెంకటనారాయణ, ఎండి.రహిముద్దీన్, గంగి శంకర్, గుర్జకుంట నర్సింహ్మా, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, నాయకులు కేశవపట్నం అంజనేయులు, శశిధరణ్, వేముల గోవర్ధన్‌గౌడ్, బొక్క సత్తిరెడ్డి, గోరకంటి రవీందర్, రఫియుద్దిన్, కట్ట సుధాకర్‌రెడ్డి, బొక్క నర్సింహ్మారెడ్డి, రాజు, చందు, సత్యనారాయణ, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి నిరు పేదలకు వరం

### పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త:** పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 103 లబ్ది దారులకు 32,93,500/ రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని అన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత నందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ భూమన్న గారి పరుశురాం రెడ్డి. పార్థసారధి. లాల్ కృష్ణ. నారాయణ. తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### 20మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

**కేశంపేట, నవంబరు 14 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేశంపేట మండలనికి చెందిన లబ్ధిదారులకు మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. కేశంపేట మండలం పరిధిలోని 20మంది లబ్ధిదారులకు 8 లక్షల 42వేల 500 రూపాయల గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయని వెల్లడించారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో సతమయ్యే నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు గూడ వీరేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు త్రిపుశెట్టి కరుణాకర్, భాస్కర్ గౌడ్ మాజీ సర్పంచ్ లు శ్రీధర్ రెడ్డి ,రాఘవేందర్ రావు , రాములు నాయక్ నాయకులు చేవెళ్ల నర్సింలు, రాజేందర్ రెడ్డి, ఎండి.ఆమేర్ , నరేందర్ రెడ్డి, నాగేశ్వర్ , మధు ,ముత్యాలు, అఖిల్ , శ్రీశైలం ,రాజేందర్ , రాజేష్, తదితరులు పాల్గొన్నారు.


కుల్కచర్లలో సంబురాలు జరుపుకుంటున్న బిజెపి నేతలు

## బీహార్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

### ..కుల్కచర్ల బిజెపి నేతలు సంబురాలు

**కుల్కచర్ల,నవంబరు 14 ప్రభాతవార్త:** బీహార్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడంతో శుక్రవారం కుల్కచర్ల బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. పటాకుల కాల్చి, స్వీట్లు తినిపిచ్చుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కన్వినర్ కరణం ప్రహ్లాదరావు మాట్లాడుతూ..ప్రజలు దేశ అభివృద్ధి కోరుకుంటున్నారనే విషయం ఎన్నికల్లో తేలిసిందన్నారు. రాబోయే తెలంగాణఎన్నికల్లో బిజెపి ప్రభుత్వమే అని తెలిపారు.

## బీహార్ విజయం చరిత్రాత్మకం

### శైలజా హరినాథ్

**మేడ్చల్, నవంబరు 14 ప్రభాతవార్త:** బీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 243 స్థానాలకు గాను దాదాపు 200 పైగా స్థానాల్లో ఎన్డీఏ కూటమి ప్రధానమంత్రి మోడీ-నితీష్ కుమార్ నాయకత్వంలో అఖండ విజయంగా సాధించడం చారిత్రాత్మకమని మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్ అన్నారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా మేడ్చల్ పట్టణంతో పాటు కిష్టాపూర్ గ్రామంలో బీజేపీ నాయకులు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పటాకులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1989 నుండి 2010 వరకు లాలూ ప్రసాద్ యాదవ్, ఆర్జేడీ పాలనలో బీహార్ రాష్ట్రం అనేక అరాచకాలు, అవినీతి, హత్యాచారాలు, గుండా గిరి, ప్రభుత్వ-ప్రైవేట్ ఆస్తుల ధ్వంసం, బెదిరింపులు వంటి అనేక సమస్యలను ఎదుర్కొందని అన్నారు. ఆ కాలంలో ప్రజలు పడిన బాధలను ఇప్పటికీ బీహార్ మరిచిపోలేదని, భవిష్యత్తులో కూడా మర్చిపోరని ప్రజలే నిరూపించారన్నారు. 15 సంవత్సరాలుగా బీజేపీ, నితీష్ కుమార్ నాయకత్వం బీహార్‌ను అటవీ రాజ్యం నుండి బయటకు తీసుకువచ్చి, ప్రజాస్వామ్య పాలన, ప్రజాసంక్షేమ కార్యక్రమాలు, విద్య-వైద్య రంగాల అభివృద్ధి ద్వారా బీహార్‌ను అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ఘనత పూర్తిగా మోడీ-నితీష్ జంటకే దక్కుతుందని తెలిపారు.

## దౌల్తాబాద్ ,దోమలో
## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**దౌల్తాబాద్,నవంబరు 14 ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పిఏసీయస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారంరోజు ప్రారంభించారు.ఈ సంధర్బంగా పిఏసీయస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్రావు మాట్లాడుతూ..రైతులందరు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాయత్రి,ఏపీఎం వెంకన్న,జంగం వీరన్న,మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్,మాజీ ఎంపిటీసీ మంజుల దస్తప్ప,ప్రమోద్‌రావు ,నరోత్తం రెడ్డి,వెంకట్రాములు,రాజశేఖర్ రెడ్డి,కృష్ణ,వెంకటప్ప ,పిఏసీయస్ వైయస్ ప్రెసిడెంట్ మల్కారాజ్,డైరెక్టర్లు నర్సిలు,గులాంబక్షి,ఆశప్ప,ఎఈఓ వైష్ణవి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

### డిసిఎంఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు

**దోమ, నవంబరు 14 ప్రభాతవార్త:** రైతులందరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి దాన్యంను అమ్ముకోవాలని దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్‌రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు దోమ మండల కేంద్రములో,దాదాపూర్ గ్రామాలలో డిసిఎంఎస్ ఆధ్వర్యములో వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంబించారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తుల దగ్గరదాన్యంను అమ్ముకొని నష్టం పోవద్దని రైతులకు సూచించారు.రైతులకు తుకంలో తరుగులో నష్టం జరుగుతుందని అందుకు గమనించి ప్రభుత్వ దరకు కొనుగోలు కేంద్రాలలో మాత్రమే దాన్యంను అమ్మాలని తెలిపారు.ఈ కార్యక్రమములో పిఏసిఎస్ చైర్మెన్ యాదవరెడ్డి,శివకుమార్‌రెడ్డి,డైరెక్టర్ జాకటి వెంకటయ్య,జాకారంనారాయణ, దుద్యలమల్లేశ్‌యాదవ్ ,జావిద్,వెంకట్‌రాములు,నర్సిములు,పుట్టి అంజిలయ్య,కాంగ్రెస్ నాయకులు,డిసిఎంఎస్ అదికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

### రైతులకు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సూచన

**యాలాల, నవంబరు 14,ప్రభాతవార్త :** రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం యాలాల మండంలోని దేవనూర్ ,యాలాల, సంగెంకుర్దు తదితర గ్రామాల్లో ఐకెపి,ఎఫ్‌పిఒ,పిఏసిఎస్ ఆధ్వర్యంలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగ ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోరి వరి ధాన్యం దొడ్డు రకంనకు క్వింటాలుకు రూ.2389,సన్న రకంకు రూ.2389 తో పాటు అదనంగా బోనస్ కింద మరో రూ.500 అదనంగా మద్దతు ధర ప్రకటించడం హర్షనీయమన్నారు.రైతులు మార్కెట్లో ధరలకు అమ్మకుండా తమ ధాన్యాన్ని వరి ధాన్యం కొనుకోలు కేంద్రాల్లోని విక్రయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ కమిటి,పిఏసిఎస్ చైర్మన్లు బాల్‌రెడ్డి,సురేందర్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కెపిఆర్ఐటికి ఉత్తమ విద్యా, సామాజిక బాధ్యత అవార్డు

**ఘట్‌కేసర్, నవంబరు 14 ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలకు 'ఇనిస్టిట్యూషనల్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అండ్ సోషల్ రెస్పాన్సబిలిటీ అవార్డు' లభించింది. కేపీఆర్ఐటీ సంస్థ పాటిస్తున్న విద్యా నాణ్యత, సామాజిక బాధ్యత, ప్రగతిశీలను పరిగణలోకి తీసుకొని బచ్చన్ బచావో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మిట్‌లో అవార్డును ప్రధానం చేశారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సీఎస్ఆర్ సమ్మిట్ 2025లో ప్రముఖ నటి అక్కినేని అమల చేతుల మీదుగా కేపీఆర్ఐటీ స్ట్రాటజీ డైరెక్టర్ కొమ్మూరి దివ్యశ్రీ అవార్డు అందుకున్నారు. కళాశాల అందిస్తున్న నాణ్యమైన విద్యా బోధనా ప్రమాణాలు, సేవాదృక్పథమైన అంశాలను గుర్తించి అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కేపీఆర్ఐటీ ఛైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, వైస్‌ఛైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, కార్యదర్శి కొమ్మూరి రాకేష్‌రెడ్డిలు ఆమెను అభినందించారు. కళాశాల డైరెక్టర్ బి.సుధీర్‌ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొనగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనాథ్ కాశ్యప్, సీఏఓ జి.నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

### మాజీ సర్పంచ్ సత్యనారాయణగౌడ్ మృతి
### -నివాళులు అర్పించిన నాయకులు

**ఘట్‌కేసర్, నవంబరు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నేత, కొండాపూర్ మాజీ సర్పంచ్ ఉట్కూరి సత్యనారాయణగౌడ్ (88) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో గ్రామస్తుల అశ్రునయనాల మధ్య ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు చేరుకొని ఆయన పార్థివదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. 5 దశబ్దాల పాటు కాంగ్రెస్‌పార్టీలో క్రమశిక్షణ, నిబద్ధత కల్గిన సీనియర్ నాయకునిగా కొనసాగారు.